**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.06-2018.**

# ఐదు బైకులు ప్రమాదం కేసులో కారు డ్రైవర్‌కు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో 2018 సంవత్సరంలో నమోదైన **క్రైం.నెం.365/2018 సెక్షన్ 279 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన రంగారెడ్డి జిల్లాకు చెందిన కుంకలగుంట మోహన్(35)కు ది.20.06.2018న 5వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితుడికి రూ.500/-ల జరిమానా విధించడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ది.14.06.2018వ తేది రాత్రి 9.00 గంటల సమయలంలో కోనేరు రామ కృష్ణయ్య వీధిలో ఒక ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న ఐదు మోటారు బైకులను నిందితుడు అయిన కుంకలగుంట మోహన్(35) తన కారు అయిన ఎపి28బివై0111 నెంబరు గల కారును అజాగ్రత్తగా నడుపి కారును రివర్సు చేస్తు మోటారు బైకులను గ్రుద్దడం వలన బైకులు ఐదు డ్యామేజ్ అవుట వలన అడబాల సత్యన్నారాయణ గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ ఎ.ఎస్.ఐ-256 శ్రీ రంగనాదుడు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడిగా ఉన్న కుంకలగుంట మోహన్(35) ది.20.06.2018న కోర్టులో నేరం ఒప్పుకున్నందున, 5వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జయబాబు గారు నిందితుడికి రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---